విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 21, డిసెంబరు 2024 | 8 పేజీలు

రోడ్డు ప్రమాదంలో
ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి

విశాలాంధ్ర-చిత్తూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం తవణంపల్లి మండలంలో చోటుచేసుకుంది. తవణంపల్లి మండలం మైన గుండ్లపల్లికి చెందిన హర్ష (17), ముత్రపల్లికి చెందిన సాయి తేజ (18)లు చిత్తూరు నగరంలోని ప్రవేట్ కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కాలేజీకి వెళ్లడానికి ద్విచక్ర వాహనంలో బయల్దేరారు. మార్గమధ్యలో అరగొండ రోడ్డులోని సత్తార్ బావి సమీపంలో బస్సు ను ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొన్నారు. దీంతో తీవ్రంగా గాయపడ్డారు వీరిని చిత్తూరు ఆస్పత్రికి తరలించే లోగా మృతి చెందారు. ఈ మేరకు తవణంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్వీ యూనివర్సిటీ హాస్టల్ ఎన్ఎంఆర్‌లను
టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలి

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ హాస్టల్ ఎఎన్ ఎం ఆర్ లను టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు యూనివర్సిటీ ఆడిటోరియం వద్ద యూనివర్సిటీ హాస్టల్ ఎన్ఎంఆర్ ల జనరల్ బాడీ సమావేశం రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో యూనివర్సిటీ అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాస్టల్ ఎం ఎం ఆర్ లు ప్రయత్నం చేస్తున్నారని, కానీ వారి జీవితాలు మాత్రం అగమ్య గోచరంగా మారాయని ఎన్ ఎం ఆర్ లు రిటైర్డ్ అయిన తర్వాత ఒక్క రూపాయి కూడా చేతికి రాకుండా బయటికి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. హాస్టల్ ఎన్ ఎం ఆర్ లకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా, వారే సొంతంగా ఖర్చు పెట్టుకుని చూపించుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం అందరికీ మిని టైం స్కేల్

2లో

ఏపి పొదుపు సంఘాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం

- వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్
- ప్రతి కుటుంబం ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్త కావాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష
- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: స్వయం సహాయక సంఘాల మహిళలు మంచి పనితీరుతో అన్ని రంగాలలోనూ ఎదగాలని, ఆర్థిక సామాజిక తదితర రంగాలలో మరింత ఎదగాలని మన పొదుపు సంఘాలు ప్రపంచ దేశాలకు మార్గదర్శక మని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల మహిళలకు అండగా వారి ఉన్నతికి సహాయ సహకారాలు అందిస్తోందని స్వయం సహాయక సంఘాల సభ్యులు లీడర్లు డిఆర్డిఏ సిబ్బంది ఆర్థిక అవకతవకలకు పాల్పడితే తప్పక చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం టిటిడీసి భవనం నందు తిరుపతి జిల్లా సమాఖ్య సర్వ సభ్య సమావేశం రెండవ వార్షిక మహా సభ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత మనం జిల్లా మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం రెండవ వార్షిక మహాసభకు హాజరవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. 1995 సంవత్సరం లోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాలు ఏర్పాటు చేశారని, నేటికీ సుమారు 30 సంవత్సరాలు అయిందని, మన రాష్ట్ర స్వయం సహాయక సంఘాలు ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందాయని తెలిపారు. స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకుని ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా సదరు సంఘాలు బలోపేతం అయ్యాయని తెలిపారు. ఇందాక చాల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఏ విధంగా ఆర్థికంగా ఎదిగారని, వారి కుటుంబానికి ఏ విధంగా అండగా నిలిచారని ఆదర్శవంతంగా తెలిపారని అన్నారు. మన ఆంధ్ర ప్రదేశ్ లోని సంఘాల పటిష్టత ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందినవని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది అధికారులు మహిళా సంఘాల సమావేశాలకు ఎస్హెచ్జి సభ్యులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా, సమావేశాలు నిర్వహణ జరిగేలా చూడాలని, మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలను డ్రోన్ దీదీలుగా ఎదగాలని వాటి వినియోగం చేసేలా మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి పటిష్ట పరచనున్నారని, టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. డ్రోన్‌లు వినియోగించి మన ముఖ్యమంత్రి విజయవాడ వరద విపత్తు సమయంలో వరద బాధితులకు ఆహారం, నీరు, మందులు తదితర సామాగ్రి అందించడానికి టెక్నాలజీని వినియోగించి ఆదుకున్నారని తెలిపారు. లక్ పతి, దీదీ లుగా మన ప్రధాన మంత్రి కావాలని కోరుకుని పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, అలాగే మన ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాల మహిళలు కోటీశ్వరులు కావాలనే ఆకాంక్షతో పలు రకాల చర్యలు

2లో

స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళ సాధికారతలో డిఆర్డిఏ పాత్ర కీలకం - అసిస్టెంట్ కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని డిఆర్‌డిఏ సమావేశ మందిరములో డి ఆర్ డి ఏ- జిల్లా సమాఖ్య 21 వ వార్షిక మహాసభ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ విచ్చేయగా, డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య తో కలసి జిల్లా సమాఖ్య మహిళలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ జిల్లాలో పనిచేయడం నాకెప్పుడూ ప్రత్యేకంగా ఉంటుందని, అందులోనూ డి ఆర్ డి ఏ కార్యక్రమాలకు హాజరు కావడం చాలా ఆనందాన్నిస్తుందని తెలిపారు. మహిళా సాధికారత అభివృద్ధికి డిఆర్‌డిఏ ముఖ్య పాత్ర పోషిస్తుందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక చాలా పథకాలు అమలు అవుతున్నాయని, వీటిని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. గ్రామ, మండల, జిల్లా సమాఖ్యలలోని మహిళలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని, ఆ దిశగా పనిచేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు స్వయం ఉపాధిలో భాగంగా వ్యాపారాల నిమిత్తం ఋణాలు బ్యాంకుల ద్వారా అందించి వారికి తోడ్పాటును అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాపారాల నిర్వహణ ద్వారా మరి కొందరికి ఉపాధి అందించవ చ్చునని, ఋణాలు పొందిన తరువాత సకాలంలో చెల్లించడం వల్ల అధిక మొత్తంలో ఋణాలు తిరిగి పొందవచ్చునని తెలిపారు. డిఆర్‌డిఏ

పిడి శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలోని సమాఖ్య మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, తీసుకున్న ఋణాలను తిరిగి చెల్లించాలని తద్వారా ఋణాలు మరలా పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మండలంలోని సమాఖ్య మహిళలు కలిసికట్టుగా పనిచేసి ఋణాలు తిరిగి చెల్లించడంలో కృషి చేయాలన్నారు. ఋణాలు తిరిగి చెల్లించడంలో ఏదైనా సమస్యలు ఉంటే మండల సమాఖ్య పరిదిలో పరిష్కరించుకోవాలని, అలా పరిష్కారం కానీ యెడల జిల్లా సమాఖ్య దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపిడి రవి కుమార్, డిపి ఎంలు రవి కుమార్, ఏపీఎం లు మధు, సుబ్బారెడ్డి, అరుణ, జ్యోతి, హేమ, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, పలువురు స్వయం సహాయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన విడుదల చేయాలి

- యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- యూనివర్సిటీలలో హాస్టల్ విద్యార్థులకు ఉచిత భోజనం అందించాలి
- ఫీజు రియింబర్స్‌మెంట్ ప్రభుత్వం నుంచి రాలేదని విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా ఉంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కె.శివారెడ్డి

వార్త మెయిన్‌లో

టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి) ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పారా తప్ప చేయడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ప్రతి ఎన్ ఎమ్ ఆర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఆరు నెలల గడుస్తున్నా ఇచ్చిన హామీని పెడచెవి పెట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. హాస్టల్ ఎన్ ఎమ్ ఆర్ లందరూ ఐక్యతతో ఉద్యమించాలని, మన సమస్య ప్రభుత్వ దృష్టికి వెళ్లేంతవరకు పోరాటం కొనసాగించాలని, అవసరమైతే సమ్మెకు కూడా వెళ్లి మన న్యాయమైన సమస్యల పరిష్కారం కై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్‌ల గౌరవ అధ్యక్షులు జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కే వై రాజా ఎండి రవి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు చిన్న, చంద్ర హాస్టల్ ఎఎన్ ఎం ఆర్ ల కార్యదర్శి సుధాకర్, మనీ పెద్ద సంఖ్యలో ఎన్ఎంఆర్ లు పాల్గొనడం జరిగింది.

అన్నదాత మహెూత్సవాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ బి.అంజద్ అలీ ఆధ్వర్యంలో అన్నదాత మహెూత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి రీజినల్ ఆఫీసు నుంచి శ్రీమతి గురుశీల, శ్రీహరి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులు స్టేట్ బ్యాంక్ నందు రైతులకు, వ్యవసాయదారులకు, వ్యాపారస్తులకు, చిరు వృత్తిదారులకు ఋణ సదుపాయం గురించి వివరించడం జరిగింది. ఈ మహెూత్సవంలో వ్యవసాయానికి సంబంధించిన అగ్రి ప్రొడక్షన్స్, కె.ఎస్.ఆర్., ఎఎఫ్ఇఎల్, ఎఐఎఫ్, ఎహెచ్ఐడిఎఫ్, పిఎంఎఫ్ఎంఇ, స్వయం సిద్ద గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయదారులు, చిరు వ్యాపారస్తులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మెన్స్ ఫుట్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్న కె.ఈ.సి విద్యార్థులు

విశాలాంధ్ర-తిరుపతి: కాలికట్ యూనివర్సిటీలో డిసెంబర్ 21న జరగబోయే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మెన్స్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, అనంతపురము తరపున పాల్గొనుచున్న 15 మంది విద్యార్థుల బృందంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నుండి సిఎస్ఈ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం విద్యార్థులు అబీన్ బేబీ మరియు శ్రీహరి, రెండవ సంవత్సరం విద్యార్థి, దీరిన్ డేవిస్ అనే ముగ్గురు విద్యార్థులు పాల్గొనుచున్నారు. వీరికి ఇంజనీరింగ్ కాలేజీ లో గత నెలరోజులుగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరు ఈ టోర్నమెంట్‌లో స్ఫూర్తిదాయకమయిన పోటీని ప్రదర్శించి విజయం సాధిస్తారని బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి.నాగరాజ్, ఇంజనీరింగ్ కాలేజీ వైస్ -చైర్మన్ డా. ఎన్.సునీల్ రాజ్, సిఈఓ సాగర్ రాజ్ ఆశాభావం వ్యక్తపరిచారు. అదేవిదంగా వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ .సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కరన్, ఫీజికల్ డైరెక్టర్. సతీష్ కుమార్, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించి విజయం తో తిరిగిరావాలని కోరారు.

గత ప్రభుత్వం వారి జేబులను నింపుకోవడానికి ప్రజల జీవితాలతో చెలగాటమాడింది

విశాలాంధ్ర-కుప్పం: గత ప్రభుత్వం వారి జేబులు నింపుకోవడానికి ప్రజల జీవితాలతో చెలగాటమాడిందని, అభివృద్ధి అన్నమాట వినపడకుండా అరాచకం సృష్టించారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. పేదరికం లేని సమాజం చంద్రబాబు కల అని ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే ఆయన కోరిక అని అన్నారు. 2వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా వానగుట్టపల్లి గ్రామంలో భువనేశ్వరి పర్యటించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగితెలుసుకున్నారు. అనంతరం మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డ్వాక్రా ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక భరోసా. మహిళలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చంద్రబాబు ప్రత్యక్షంగా చూశారు. డబ్బు కోసం ఆడబిడ్డలు కష్టపడకూడదు, ఎవరిపైనా ఆధారపడకూడదు అనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు. ఒకప్పుడు వందా, రెండు వందల కోసం తండ్రిపైనో, భర్తపైనో ఆధారపడిన మహిళలు నేడు నేరుగా బ్యాంకుకు వెళ్లి లక్షల రూపాయిల లావాదేవీలు నడుపుతున్నారంటే అందుకు చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా సంఘాలే కారణం. నేను కోరుకునేది ఒకటే...మహిళలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలి. తాము సంపాదించిన డబ్బును ఖర్చు చేసుకునే హక్కు వారికి ఉంటుంది. మహిళలు ఆనందంగా ఉంటే ఆ కుటుంబం కూడా సంతోషంగా ఉన్నట్టే. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారు. నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్లూ కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంది. మీరు చంద్రబాబుని గెలుపించుకుని ముఖ్యమంత్రిని చేశారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలవబోతోంది. మోడల్ మున్సిపాలిటీగా కుప్పం, కుప్పం ను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం రూ. 1కోటి 40 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి) తీసుకుంటున్నారని అన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, వారి మిద్దె పైన రూఫ్ టాప్ సోలార్ ప్యానల్ లు ఏర్పాటు చేసుకొని, తద్వారా విద్యుత్ వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధికి ఎంతగానో ఉపయోగ పడతున్నాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. దేశంలో అత్యధిక మహిళా సంఘాలు కలిగి ఆర్థికంగా క్రమశిక్షణతో జీవనోపాదులు సక్రమంగా నిర్వహించుకుంటూ మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో పోటీగా మిన్నగా రాణిస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నారని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే పిలుపు ఇచ్చి ప్రతి కుటుంబం నుండి ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్త తయారు కావాలని ఆకాంక్షించిన మేరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మహిళలు పొదుపును క్రమం తప్పకుండా సక్రమంగా చేస్తూ తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి బ్యాంకులకు చెల్లించినచో బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తారని, అదే విధంగా బ్యాంకులు మహిళా సంఘాలకు రుణాలు అందచేయాలని ఎల్డిఎం విశ్వనాథ్ రెడ్డికి సూచించారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోందని దానిని అందిపుచ్చుకుని మహిళలు ఎదగాలని తెలిపారు. ప్రతి మహిళ విద్యా అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. ఉన్నతి, స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజి తదితర పథకాలను మహిళలు వినియోగించుకుని మరింతగా ఎదగాలని కోరారు. వారు చేసుకునే వ్యాపారాలకు మార్కెటింగ్ మరియు ఇతర సదుపాయాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలు బ్యాంకు రుణాలు, పొదుపు, జీవనోపాధి కార్యక్రమాల్లో ఎవరైనా ఆర్థిక మోసాలకు, నేరాలకు పాల్పడితే తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే గతంలో జరిగిన అవకతకలపై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలని పథక సంచాలకులు డిఆర్డిఏ వెలుగు వారిని కలెక్టర్ ఆదేశించారు.పిడి డిఆర్డిఎ శోభన్ బాబు మాట్లాడుతూ మన తిరుపతి జిల్లాలోని జిల్లా సమాఖ్యలో మార్చి 31, 2024 నాటికి 34040 మహిళా సంఘాలలో 340754 మంది సంఘ సభ్యులు కలిగి 1283 గ్రామ సంఘాలు ఉన్నాయని 34 మండల సమాఖ్యల యొక్క సభ్యత్వంతో తిరుపతి జిల్లా సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘములు చట్టం 1995 కింద రిజిస్టర్ చేయబడినదని తెలిపారు. జిల్లా సమాఖ్య, జిల్లాలోని గ్రామీణ మహిళా సంఘాలు చేపట్టిన పలు కార్యక్రమాలు, ఆర్థిక క్రమశిక్షణ తదితర వివరాలు తెలిపారు.జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంధ్య తిరుపతి జిల్లా సమాఖ్య ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా సమాఖ్య సర్వ సభ్య సమావేశం 2 వ వార్షిక మహా సభ సమావేశం నివేదిక వివరించారు. అలాగే పలువురు స్వయం సహాయక సంఘాల మహిళలు వారి జీవనోపాదులను ఏ విధంగా వృద్ధి చేసుకున్నారు అనే వివరాలను సభ్యులతో పంచుకుంటూ కలెక్టర్ కు వివరించారు.తదుపరి జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గం ను (అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, ఉపకార్యదర్శి,సంయుక్త కార్యదర్శి) ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా డిపిఎం వెంకటేష్ వ్యవహరించారు. ఎన్నికయిన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారిని లక్ష్మి, అదనపు పతక సంచాలకులు వెలుగు ప్రభావతి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, జెడ్ఎంఎస్ కార్యవర్గ సభ్యులు, మండల సమాఖ్య స్వయం సహాయక సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుడ్డ సంచుల పంపిణీ

విశాలాంధ్ర-కోట: కోట మండలం పెద్ద గోవిందపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో 270 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట గిరిధర్ బాబు, స్థానిక గ్రామీణ వైద్యులు, శతాధిక ప్రతిష్టాపనాచార్యులు వాకాని కృష్ణ ప్రసాదాచార్యులు చేతుల మీదుగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గిరిధర్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన ప్రపంచంలోని మానవాళికి అనేక రకాలైన శారీరక రుగ్మతలతో పాటు వాతావరణ కాలుష్యం జరుగుతుందని దీనిని నివారించడం కోసం చిన్నారులకు ప్లాస్టిక్ సంచులు వద్దు గుడ్డ సంచులు ముద్దు అనే నినాదంతో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల దాతృత్వంతో గుడ్డ సంచులు పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, ఉపాధ్యాయులు ప్లాస్టిక్ వినియోగం వలన వచ్చే అనర్థాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.వీరయ్య, వి.సుబ్బారావు, ఎస్.కె. నుమాయిష్, లక్ష్మి, సుజాత, ఎస్.కె రఫీ, స్వాతి, జయశ్రీ, ఏడుకొండలు, వెంకయ్య, పరాంకుశం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారతీయ యోగాసన ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొననున్న ఎన్.ఎస్.యు యోగా విద్యార్థులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: భువనేశ్వర్ లోని కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ ఆద్వర్యంలో జరుగనున్న ఆల్ ఇండియా యోగాసనా ఛాంపియన్‌షిప్ కోసం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, యోగా విజ్ఞాన విభాగం, విద్యార్థులను ఎంపికచేసి వారిని ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ యోగాసనా ఛాంపియన్-2024లో పాల్గొనడానికి విశ్వవిద్యాలయం తరపున 11 మంది విద్యార్థులను పంపించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కని ప్రదర్శన చేసి విశ్వవిద్యాలయానికి పురస్కారాలు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆయన ఎంపికైన యోగా విద్యార్థులందరికీ ట్రాక్ సూట్‌లను పంపిణీ చేసి, శుభాశీస్సులు అందించి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డా.ఆర్.లక్ష్మీనారాయణ, యోగ విజ్ఞాన విభాగ ఇన్చార్జి విభాగాధ్యక్షులు,కె.సి లోకేశ్వర్ యోగవిభాగ అధ్యాపకులు డా.వి.సేతురాం అసిస్టెంట్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొనడానికి వెళ్ళే విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విభిన్న విభాగాల అధ్యాపకులు శుభాభినందనలు తెలియజేశారు.

ఎంఎస్ఎంఈల అభివృద్ధికి సహకరించండి

- డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కళాసృష్టి కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా శాఖ అభివృద్ధి అదనపు కమిషనరు అశ్వినిలాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఎస్ఎంఈలపై నిర్వహించిన సమావేశంలో శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ కలంకారీ, కొయ్యబొమ్మల కళాకారుడు, కళాసృష్టి కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి పాల్గొన్నారు. ఇందులో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమల అభివృద్ధి, ప్రోత్సాహం, మార్కెటింగ్, రాయితీ, ఎగుమతి, నాణ్యత, శిక్షణ, క్లస్టర్ల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారికి ప్రత్యేక ఆహ్వానం పంపారు. ఈ సందర్భంగా దశరథాచారి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లుగా సూక్ష్మ, చిన్న, భారీ పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ప్రోత్సాహం రాలేదన్నారు. అన్ని పరిశ్రమలు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నందున పరిశ్రమల అభివృద్ధికి చాలా కృషి చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమలకు రాయితీ ఎక్కువగా ఇచ్చి ప్రోత్సహించాలని దశరథాచారి కోరారు. ఇందుకు అశ్వినిలాల్ సానుకూలంగా స్పందించారు.

రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దిగుపల్లి పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు శుక్రవారం అధిక సంఖ్యలో 101 దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తాసిల్దార్ మాధవి తెలిపారు మండలంలో ఇప్పటివరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కంటే దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చిన పంచాయతీ దిగుపల్లి పంచాయతీని బోయకొండ సమీపంలో డీకేటి భూముల ఆక్రమణలు అధిక సంఖ్యలో ఇంటి స్థలాలు పట్టా లేని భూములు అనుభవంలో ఉన్నాయన్న రైతులు సాగులో ఉన్న వారికి పట్టా ఉండదు. పట్టాభూమి గల రైతుకు సర్వే నెంబర్లు ఉండవు ఇలాంటి సమస్యలే అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు బోయకొండ సుబ్బు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భారతి మండల సర్వేయర్ గుణశేఖర్ సచివాలయ సిబ్బంది సబ్ రిజిస్టర్ జూనియర్ అసిస్టెంట్ గంగాధర్ సచివాలయ సిబ్బంది తెలుగుదేశం కార్యకర్తలు రెడ్డి ఘన బాలాజీ సోము హరి బాలకృష్ణ పెద్దూరు గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని కత్తెర పల్లె గ్రామం నందు వెలిసి ఉన్న యాదవ కుల మాతృదేవత మేడాలమ్మ తల్లి ఆలయానికి ప్రభుత్వం నుండి అందుతున్న ధూప దీప నైవేద్యం, అయితే ప్రభుత్వం నుండి ధూప, దీప, నైవేద్యం అందడం లేదని అక్కడ భక్తులు పేర్కొన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అక్కడ వాసులు కోరుతున్నారు. ఈ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి అందల్సిన దుపా, దీప, నైవేద్యం అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కత్తెర పల్లె వాసులు కోరుతున్నారు.

క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర- తిరుపతి కార్పొరేషన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని ఆయన చెప్పారు. 27వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ బాయ్స్ రీజనల్ మీట్ ను పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. పోటీలను జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. విద్యార్థుల మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం చేస్తాయని ఆయన చెప్పారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్కడ అమ్మాయి...ఇక్కడ అబ్బాయి సినిమా నుంచి కూడా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రపంచస్థాయి ఏషియన్ స్పోర్ట్స్, 2026 ఒలంపిక్ స్పోర్ట్స్, 2028 కామనవెల్త్ క్రీడలను నిర్వహించకలిగిన క్రీడా సముదాయాలను నిర్మించాలనేది మన ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ

కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీషా, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, సాంకేతిక విద్యా శాఖ జాయింట్ డైరక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా, ప్రిన్సిపల్ ద్వారకానంద రెడ్డి, పిజికల్ డైరక్టర్ రాజీవ్, స్టేట్ ఫిజికల్ డైరక్టర్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని సత్యవేడు తహసిల్దారు సుబ్రమణ్యం స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నఈటి పాకం గ్రామంలో గ్రామ సర్పంచ్ గోవింద్ స్వామి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది.ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ మస్తాన్, టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రధానంగా భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. సదస్సులో రెవెన్యూ, దేవాదాయ, భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లు మార్పు,సరిహద్దు సమస్య,కబ్జాలతో కోల్పోయిన భూములు, చుక్కల భూములు పరాధీనం వంటి పలు సమస్యలపై వినతలు సమర్పించుకోవచ్చును అన్నారు. అనంతరం పలు సమస్యలపై ప్రజలు వినతుల సమర్పించారు. పాలగుంట దళితవాడలో సర్వే నెంబరు 0-90 లోని నాలుగు ఎకరాల స్మశాన వాటిక భూములను వేరే వారు పేరుతో మంజూరైన పట్టాలను రద్దు చేయాలని సర్పంచ్ గోవింద్ స్వామి వినతి ఇచ్చారు.అలాగే తమిళనాడు చెన్నై ముత్తు వాసి పేరుతో ఉన్న సర్వే నెంబరు 304/2, 3,4 లో దాదాపు 27 ఎకరాల ప్రభుత్వ భూముల పట్టాలను రద్దు చేయాలన్నారు.పాలగుంట శివాలయానికి దారి సౌకర్యం కల్పించాలని సర్పంచ్ గోవిందస్వామి విన్నవించారు.చెరువు మరమ్మతు పనులు చేయించి బాగు చేయాలని పాలగుంట గ్రామస్తులు శ్రీరాములు విన్నవించారు. తమకు ఇంటి పట్టా మంజూరు చేయాలని పాలగుంట మహిళ నీలిమ వినతి సమర్పించారు. సర్వే నెంబరు 266 లో తమ స్వాధీనంలోని 18 సెంట్లు భూమికి సంబంధించి రైతు పరందమయ్యా తప్పుడు రికార్డు సృష్టించి అమ్మేసినట్టు బాధిత రైతు రమణయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్ఐ సురేష్, వీఆర్వో రమేష్, వినోద్ కుమార్, సచివాలయ సర్వేయర్ చెంచు బాబు, పంచాయతీ సెక్రెటరీ జలజశ్రీ, డిజిటల్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి డ్యాం పరిశీలన

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: తిరుపతి నగరానికి త్రాగునీరు అందించే కల్యాణి డ్యామ్ నందు నీటి మట్టాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. కళ్యాణి డ్యామ్ 900 ఎం.సి.ఎఫ్.టి. సామర్థ్యం కలిగి ఉందని, ప్రస్తుతం 310 ఎం.సి.ఎఫ్.టి. ల నీటిమట్టం ఉందని, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర విషయాలను ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న నీరు ఆరు, ఏడు నెలల వరకు సరఫరా అయ్యే అవకాశం ఉందని అన్నారు. వర్షపునీరు పెద్ద ఎత్తున కల్యాణి డ్యామ్ కు చేరితే ప్రజలకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కళ్యాణి డ్యామ్ నుండి నీరు సరఫరా అయ్యే పైప్ లైన్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎక్కడ నీరు వృధా కాకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ మరమ్మత్తులు ఉంటే చేయించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డిఈ మధుకుమార్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చొరవతో రోడ్డు పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని చిన్నమ నాయునిపల్లి గ్రామానికి పలమనేరు-పుంగనూరు జాతీయ రహదారి నుండి తారు రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తమ తరతరాల కల, చిరకాల వాంఛ నెరవేర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సోమశేఖర్ గౌడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటరమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ సీనప్ప మరియు తిరుమలయ్య, నాగరాజ, రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం, వెంకటరమణ, గంగాధర, సెల్వ, సెక్షన్ ఇంచార్జు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పాలక మండలి చైర్మన్‌గా కూరపాటి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పాలకమండలి చైర్మన్‌గా సత్యవేడు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన ప్రముఖ కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ వైస్ ప్రెసిడెంట్ కూరపాటి శంకర్ రెడ్డి నియమితులు కానున్నారు. ఈ మేరకు మరో రెండు మూడు రోజుల్లోనే ప్రభుత్వం ఉత్తర్వులు వెలువడునున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పడ్డ ఆశావహుల్లో బొజ్జల సుధీర్ రెడ్డి, ఎస్సివి నాయుడుతో పాటు శంకర్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే చివరి క్షణంలో శంకర్ రెడ్డిని పిలిపించి చంద్రబాబునాయుడు సర్ది చెప్పడంతో పాటు అధికారంలోకి రాగానే వేరే పదవి ఇస్తామని భరోసా కల్పించినట్టు సమాచారం. అయితే తుడా పాలకమండలి చైర్మన్ పదవి కోసం మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, ఎస్సివి నాయుడు, రియల్ ఎస్టేటర్ డాలర్ దివాకర్, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహ యాదవ్, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెరపైకి వచ్చిన చివరకు కూరపాటి శంకర్ రెడ్డికి తుడా పాలకమండలి చైర్మన్ పదవి వరించనున్నట్టు తెలుస్తోంది. కాగా సత్యవేడు మండలం రేపల్లెవాడ గ్రామంలో కమలమ్మ,మునిరెడ్డి దంపతులకు 1971 డిసెంబర్ 25వ తేదీన శంకర్ రెడ్డి జన్మించారు. సత్యవేడులో పదవ తరగతి వరకు చదువుకొని ఇంటర్ విద్యను తిరుపతిలో పూర్తి చేయడం జరిగింది. అనంతరం కడప కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసిన తర్వాత హైదరాబాదు కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీలో చిరు ఉద్యోగిగా చేరారు. అప్పటినుంచి తిరిగి చూడకుండా అంచలంచలుగా ఎదుగుతూ నేడు కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్గా కూరపాటి శంకర్ రెడ్డి పనిచేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతి మారుతి నగర్‌లో నివాసం ఉంటున్నారు. శంకర్ రెడ్డి తల్లి కమలమ్మ 2014 లో రేపల్లెవాడ గ్రామానికి సర్పంచ్గా సేవలందించారు. పైగా ఇదే మండలంలోని కొత్తమారికుప్పం, కొల్లడం, చెన్నేరి గ్రామాల్లో ఉన్న బంధు వర్గాలతో సత్సంబంధాలు కొనసాగుతున్నాయి.దీంతోపాటు ప్రస్తుత సత్యవేడు ఎమ్మెల్యే జడ్పిటిసిగా కొనసాగుతున్న విజయలక్ష్మి స్వయాన శంకర్ రెడ్డికి మేనకోడలు కావడం గమనార్హం. దీంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో, ఉన్నత విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు అత్యంత సన్నిహితులు కావడం కూడా తుడా పాలకమండలి చైర్మన్ పదవి వరించడంలో కూరపాటి శంకర్ రెడ్డికి కలిసి వస్తోంది.

శాస్త్ర-సాంకేతికత నమూనాల ప్రదర్శన

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు శారదానగర్ లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం సైన్స్ మరియు సోషల్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధ్యార్దినీ విధ్యార్దులు పలు అంశాలలో రూపొందించిన నమూనాలను తల్లి తండ్రులు ఆసక్తిగా తిలకించారు. ఉపాధ్యాయులు విధ్యార్దులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలతో విధ్యార్దులలో నిద్రాణంగా దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రేపు కూడా కొనసాగుతుందన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-తడ: రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి కోరారు. శుక్రవారం మండలంలోని వాటంబేడు గ్రామంలో తహసీల్దార్ శరత్ బాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్మయి మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులో తమ దృష్టికి తెచ్చిన సమస్యలకు నిర్ణీత వ్యవధిలో అధికారులు పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ సర్వీసుల్లో స్వీకరించే ప్రతి అర్జీకి న్యాయపరమైన పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ సదస్సులో అన్ని శాఖల అధికారులు స్థానిక నాయకుడు బొమ్మన ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

జననేత జగనన్న జన్మదిన వేడుకలకు సిద్ధంకండి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు పెద్ద ఎత్తున రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా జరగబోయే కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకుడు టి.రాకేష్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి పేదవారికి అన్నదాన కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు అండగా నిలబడుతూ అన్ని విధాలుగా పార్టీ బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఆదివారం జరిగే జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతి పేదవాడిని గుర్తించి వారు కావాల్సిన చిన్న చిన్న అవసరం సహాయపడతామని ఆయన స్వయంగా విశాలాంధ్ర విలేకర్ దినపత్రిక తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు శుక్రవారం రావు కాల అభిషేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. పూజలో పాల్గొన్న భక్తులకు గాజులు పసుపు తీర్థప్రసాదాలు అందజేయడం ఆనవాయితీ శుక్రవారం రోజు బోయ కొండకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం కల్పించారు అర్చకులు ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని భక్తులకు దర్శనం కల్పించారు ఈవో ఏకాంబరం ఆదేశాల మేరకు భక్తులకు త్రాగనీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి, 11న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జనవరి 10న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 3.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 3.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు తిరిగి 5 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, ఆంగ్ల నూతన సంవత్సరాది 2025 జనవరి 1న వేకువజామున 1 గంట నుండి 4 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 4 నుండి సాయంత్రం 5 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు రాత్రి కైంకర్యాలు, తిరిగి సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారన్నారు. ఈ రెండు పర్వదినాలను పురస్కరించుకుని టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

- బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం వారు ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద భారత వ్యవసాయ పరిశోధన మండలి సహకారంతో శుక్రవారం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు సచివాలయంలో వనరాజు జాతికి చెందిన పెరటి కోళ్లు దాణా మందులు, నీటిని సరఫరా చేసే పరికరము, మినరల్ మిక్సర్ 30మంది రైతులకు పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్ ధర సుమారు రూ.4వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొజ్జల రిషితానరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనా ఫలాలు రైతులకు చేరడం అభినందనీయమన్నారు. పెరటి కోళ్లను పెంచడం వల్ల పోషకాహారంతో బాటు కుటుంబానికి అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చేపట్టడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.జగపతి రామయ్య మాట్లాడుతూ... పాడి పశువుల పెంపకం, యాజమాన్య పద్ధతులు తెలుసుకుని విలువ ఆధారిత పాలు, మాంసం ఉత్పత్తుల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. తమ కళాశాల ప్రొఫెసర్లు నిర్వహించు శిక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రొఫెసర్ రాంబాబు నాయక్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ వీ శ్రీకాంత్ బాబు, ఊరందూరు డాక్టర్ ఊహ, ప్రొఫెసర్లు గంగరాజు, షకీలా, విజయభాస్కర్, వెంకటేశ్వర్లు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

మమ్రే బాప్టిస్ట్ మినిస్ట్రీస్ వారి 40 వార్షికోత్సవం

విశాలాంధ్ర-రేణిగుంట: మమ్రే బాప్టిస్ట్ మినిస్ట్రీస్ వారి 40 వార్షికోత్సవం మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు బిషప్ జాన్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్టమస్ ఆరాధనలో పాల్గొన్న ఏపీబీసీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్, విజయనగరం నుంచి ఏపీబీసీ ప్రెసిడెంట్ బిషప్ బాలరాజు, తేలప్రోలు నుంచి బిషప్ డీడో డీన్ జాకబ్, చోడవరం నుంచి ఆర్చ్ బిషప్ సాల్మన్ రాజు, అన్నవరం నుంచి పాస్టర్ దువ్వూరి జోజి, పోరంకి నుంచి పాస్టర్ ఇశ్రాయేలు, ఉప్పులూరు గ్రామం నుంచి పాస్టర్ పాల్ హగ్గయి, పోరంకి నుంచి పాస్టర్ ఫిలిప్పు, కోలవెన్ను నుంచి పాస్టర్ కొక్కిలిగడ్డ రత్నకుమార్ మరియు జాన్ పాల్ ఫ్యామిలీ మెంబర్స్ ఎం.ఉదయలక్ష్మి, ముల్లంగి శోభారాణి, పులిమామిడి మేరీ, లాం సృజన, వేజెండ్ల సులోచన, కొక్కిలగడ్డ దివ్య జ్యోతి కుటుంబాల సమక్షంలో మరియు మమ్రే బాప్టిస్ట్ మినిస్ట్రీస్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏపీబీసీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ కుమార్ సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించబడినది. విచ్చేసిన అందరికీ ఉచితంగా క్యాలెండర్ మరియు వృద్ధులకు నూతన వస్త్రములు బహుకరణ ప్రవీణ్ చేతుల మీదుగా జరిగినది.

జంపాల వారి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ఇరికిపెంట గ్రామంలో అత్యంత వైభవంగా జంపాల ధాన్విక పుట్టినరోజులు వేడుకలను తెలుగుదేశం సీనియర్ నాయకుడు జంపాల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో మనవరాలు పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు 50 కేజీల కేక్ కట్ చేసి రెండు వేల మందికి పైగా భోజన వసతి కల్పించారు చుట్టుపక్కల 15 గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు బంధువులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

ఖాతాదారుల విస్తృత సేవల్లో ఏపీజి బ్యాంక్

విశాలాంధ్ర-కోట: ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 89 శాఖలతో 6300 కోట్ల రూపాయల వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ఖాతాదారులకు విస్తృత సేవలు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ అందిస్తుందని ఉమ్మడినెల్లూరుజిల్లా రీజినల్ మేనేజర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కోటపట్టణంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకును శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్ తిరుపతిజిల్లాలో 21శాఖలతో నెల్లూరుజిల్లాలో 68 శాఖలతో ప్రతి ఒక్క ఖాతాదారు అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. తమ బ్యాంకు అందించే ప్రత్యేక డిపాజిట్ పథకాలైన ప్రగతి త్రివేణి 333 రోజులు, ప్రగతి కుబేర్ 444రోజులు ద్వారా అత్యధిక వడ్డీ రేటు 8.30 శాతం వరకు వడ్డీ అందిస్తుందని అదేవిధంగా రుణ పథకాల ద్వారా ప్రగతి రూఫ్ టాప్ సోలార్ పథకం ద్వారా 78 వేల రూపాయల వరకు సబ్సిడీ పొందవచ్చని అలాగే ప్రగతి స్వగృహ రుణాలు, విద్యా రుణాలు,ప్రగతి మల్టీపర్పస్ మార్ట్ గేజ్ రుణ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.డిసెంబర్ 31 లోగా తమ బ్యాంకు అందించే రుణపథకాలలో రిటైల్ పండగ రుణాలు క్యాంపెయిన్ కింద రుణం తీసుకున్న వారికి మార్ట్ గేజ్ చార్జీలు, ప్రాసెసింగ్ చార్జీలు, డాక్యుమెంటేషన్ చార్జీలు వర్తించవని తెలియజేశారు. అలాగే తమ బ్యాంకు మొండిబకాయల విషయంలో ప్రస్తుతం ప్రత్యేక వన్ టైం సెటిల్మెంట్ పథకం అమలులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ టి.రజిని, ఫీల్డ్ ఆఫీసర్ జి.శ్రీను, క్యాషియర్ నితిన్ సాయి, ఖాతాదారులు పాల్గొన్నారు.

వ్యక్తి గత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర-గంగవరం: వ్యక్తి గత సుభ్రతతోనే వ్యాధులు దూరం చేయవచ్చుని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో పర్యటించి శుభ్రతపై అవగాన కల్పించారు. కార్యక్రమం లో అసిస్టెంట్ మలేరియా అధికారి విశ్వనాథరెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ జయశంకర్ ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-వి.కోట: ఒడ్డె ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని అలాగే వడ్డెర కులస్తులను ఎస్టీలో చేర్చాలని వడ్డెర యువనాయకుడు డాక్టర్ యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యస్.సవిత తో మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడిన వడ్డెర కులస్తులను ఎస్టి లేదా ఎస్సీ జాబితాలో చేర్చాలని, స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు" వడ్డే ఓబన్న" జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని విన్నవించిన వడ్డెర యువనాయకుడు డాక్టర్.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ వినతిపత్రం అందించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో వడ్డెరలకు ప్రాధాన్యత ఇవ్వాలని, 2024 ఎన్నికల సమయంలో తెలుగుదేశం జనసేన పార్టీలు ఇచ్చిన హామీలలో భాగంగా వడ్డెర కులస్తులకు రావాల్సిన రాయితీలను, ప్రభుత్వ కాంట్రాక్టులలో వడ్డెర యువతకు ప్రాధాన్యత, చట్టసభలలోకి వెళ్లే అవకాశం మరియు వడ్డెరులకి ఆర్థిక పరిపుష్టిని అందించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వడ్డెర కులస్తులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఇదే విషయంపై గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018 లో సత్యపాల్ కమిటీ వేసి 173 జీవో జారీ చేయడం జరిగిందని గుర్తు చేస్తూ కొన్ని అని వార్య కారణాల వల్ల ఆగిపోయిన జీవోను మరలా పునరుద్ధించి వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం కృషి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి 30లక్షలకి పైగా ఉన్న వడ్డెర కులస్తులకు న్యాయం చేయాల్సిందిగా మంత్రి కి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయాలపై ప్రభుత్వం సమ్మతం గానే ఉన్నట్టు తెలుపుతూ త్వరలోనే వడ్డెర కులస్తుల డిమాండ్లను పరిష్కరించే దిశగా పలు విషయాలపై అధికారికంగా నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు భాను ప్రకాష్, నారాయణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా కేంద్ర హోమ్ మినిస్టర్‌గా కొనసాగుతున్నారంటే అంబేద్కర్ ఆశయాలతోనే

విశాలాంధ్ర-పెద్దపంజాణి: రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కు లేదని పెద్దపంజాణి మండలం మాల మహానాడు మండల అధ్యక్షులు టి.యం. మంజునాథ్ ఘాటుగా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షాకు నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అంబేద్కర్ వాదులు, వారసులు ఊరుకోరు అనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. మీలాంటి వ్యక్తులు ప్రజాస్వామ్యంలో నాయకులుగా ఉంటే దేశానికి ప్రమాదకరమని అందుకే నోరు అదుపులో పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమిత్ షా కేంద్ర హోం మంత్రి పదవిలో కొనసాగుతున్నాడు అంటే అది అంబేద్కర్ పెట్టిన బిక్ష అని గుర్తు చేశారు. కేంద్ర హోమ్ మినిస్టర్ దేశానికి ఒక బాధ్యత గల పదవులో పౌరుడిగా ఉండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ప్రజలు ఎక్కువగా పదేపదే మాట్లాడుతున్నారని, ఆయన గురించి మాట్లాడకుండా భగవన్నామ స్మరణం, చేస్తే పుణ్యమొస్తుందని చట్ట సభల్లో బహిరంగ వ్యాఖ్యలు చేయడం ఆయన బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దేశంలోని కోట్లాదిమంది వ్యతిరేకిస్తున్నందుకు నైతిక బాధ్యత వహించి క్షమాపణలు తెలియజేయా లన్నారు లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటివరకు అంబేద్కర్ గురించి విమర్శించిన వారు చరిత్రహీనులైనారు అనే విషయం కేంద్ర హోం మంత్రి గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అమర్ నారాయణ, తిప్పన్న, యూత్ నాయకులు వెంకటేష్, నాగరాజు రెడ్డప్ప, శివన్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-పలమనేరు: కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం, పార్థసారథి చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు సాంబశివ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు గుండెకాయలాగ రక్షణ కల్పించే విలువైన పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన మైనార్టీల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి పదేపదే మాట్లాడడం సరికాదని, భగవన్నామ స్మరణం చేస్తే స్వర్గ లోకం ప్రాప్తి చెందుతారని బాధ్యత రాహిత్యంగా మాట్లాడడం బావ్యం కాదన్నారు. దేశ ప్రజలు, రాజ్యాంగం, అంబేద్కర్, సమాజం పట్ల విలువ తెలియని వ్యక్తులు లాగా మాట్లాడుతున్నారంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అమిత్ షా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యల వలన దేశములోని 140 కోట్ల మంది మనోభావాలు దెబ్బ తిన్నాయని గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం దిశా నిర్దేశం చేసే పార్లమెంటులో ప్రశాంతంగా జరగాల్సిన సమావేశం గందరగోళం మధ్య, నిరసనల మధ్య పార్లమెంట్ ప్రాంగణం దద్దరిల్లిపోవడానికి కేంద్ర హోమ్ మినిస్టర్ కారణమన్నారు. అదేవిధంగా అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి చేసిన వ్యాఖ్యలకు ఆంధ్రప్రదేశ్లో బిజెపి మిత్రపక్షాలైన టిడిపి, జనసేన, వైఎస్ఆర్సిపి పార్టీల వైఖరి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రజాస్వామ్యములో బతుకుతున్న వివిధ మతాలు, కులాల ప్రజలు ఏయే ఆచారాలు చేసుకోవాలో ఆయా ప్రజలకు తెలుసని ప్రత్యేకంగా కేంద్ర మంత్రి అమిత్‌షా చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఆయన మాటలు చూస్తుంటే హిందుత్వంలోని మను వాదాన్ని, ప్రోత్సహించే విధంగా ఉందని, అయినా అంబేద్కర్ గురించి మాట్లాడితే దేశ ప్రజలు ఎవరిని క్షమించరనే విషయం అమిత్ షా లాంటోళ్లు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, బుజ్జమ్మ, గంగిరెడ్డి, ఆనంద్, సుదర్శన్, శివ, పాండా చారి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి

పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు డిమాండ్ చేశారు. పలమనేరు ఎన్జీఓ హోం నందు జరిగిన పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చర్చించారు. ఇటీవల జిల్లా పరిషత్ పరిధిలో పలు కేడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడమే కాకుండా, కారుణ్య నియామకాలు కూడా కల్పించిన జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు కు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్జీఓ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, సంఘం ప్రతినిధులు వినోద, భాస్కర్, రాజశేఖర్, సుజాత, గాయత్రి, గజేంద్ర, ఇంతియాజ్, పురుషోత్తం, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 22 మందికి ప్లేస్మెంట్

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడాప్ అలాగే డీఆర్డీఏ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాలో 22 మందికి ప్లేస్మెంట్ దొరికిందని ఐటీఐ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్. రాజేష్ అన్నారు. శుక్రవారం ఐటీఐ కళాశాల ఆవరణంలో జరిగిన జాబ్ మేళాలలో ఆయన మాట్లాడుతూ అనే కంపెనీలు హజర్ అయిందని, అందులో ఆపోలో ఫార్మసీ, జెప్లోఇష్పేతం, విహారి మార్కెటింగ్ ప్రవేటు. లిమిటెడ్ కంపెనీ ప్రతి నిధులు రావడంతో అందులో ఆపోలో ఫార్మసికి 8 మంది. జేప్లో కంపెనికి 5 మంది. ప్రీతియం కంపెనికి 5 మంది. విహారి మార్కెటింగ్ కంపెనికి 4 ఎంపికై నట్లు ఆయన తెలిపారు. ఇంటర్వ్యూకు 10వ తరగతి నుంచి డిగ్రీ స్థాయి వరకు హాజరైయ్యాని పేర్కొన్నారు. ఆనంతరం కంపెనీ యాజమాన్యం వారికి ఆర్డర్ కాఫీలను అందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్లేస్మెంట్ అధికారి సీ, చైతన్య నైపుణ్యాభివృద్ధి తో ఆర్డినేటర్ అబ్దుల్ అజీష్, డీపీవా లోకేష్ పలువురువు విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాట్ ఫలితాల్లో 'కౌటిల్య' విద్యార్థులు టాపర్లు

ఎమ్. మోక్షజ్ఞ పెర్సెంటైల్ : 93.38 | భవ్యశ్రీ నిషిత పెర్సెంటైల్ : 92 | జి. వంశీ యాదవ్ పెర్సెంటైల్ : 90.93 | కె. హారిక రాజు పెర్సెంటైల్ : 85 | పి. శ్రీనిథి పెర్సెంటైల్ : 83.76

విశాలాంధ్ర-తిరుపతి: దేశ వ్యాప్తంగా విడుదల చేసిన జాతీయ స్థాయి క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్) ఫలితాలలో తిరుపతి ఎమ్.ఆర్. పల్లి సర్కిల్ వద్ద వున్న 'కౌటిల్య ఇన్స్టిట్యూషన్' కి చెందిన దాదాపు 10 మంది విద్యార్థులు క్యాట్‌లో జాతీయ స్థాయి టాప్ స్కోర్‌లు సాధించారు. వీరిలో మట్టం మోక్షజ్ఞ కు 93.38 పెర్సెంటైల్ స్కోర్, భవ్య శ్రీ నిషిత-92, జి.వంశీ యాదవ్-90.93, కె.హారిక రాజు- 85, పి. శ్రీనిధి- 83.7 పెర్సెంటైల్ స్కోర్లు సాధించారు. వీరంతా తిరుపతి 'కౌటిల్య' లో క్యాట్ కోసం గత ఒక సంవత్సరంగా లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొన్నారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులకు మంచి పెర్సెంటైల్ స్కోర్స్ సాధించారు. ఈ సందర్భంగా టాపర్లను కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్, ఫ్యాకల్టీ లు -ఎన్.హరి, సీనియర్ మేనేజర్ ఎన్.ఎస్.రెడ్డి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లడుతూ "గత 15 సంవత్సరాలుగా కౌటిల్య కోచింగ్ ద్వారా అనేక వందల మంది విద్యార్థులు జాతీయ స్థాయి లో టాపర్లుగా నిలిచి, ప్రముఖ ఐ.ఐ.ఎం లలో (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్- అహ్మదాబాద్, బెంగళూరు, కలకత్తా)లో ఎం.బి.ఏ సీట్లు సాధించారు' అని శ్రీధర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఈ క్యాట్ పరీక్షకు సంబంధించి, ఉచిత గైడెన్స్ కోసం కౌటిల్య సంస్థ ను 9698123456 కు ఫోన్ లో సంప్రదించవచ్చు. ఈ క్యాట్ పరీక్షను ఐ.ఐ.ఎమ్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్- కలకత్తా చే నవంబర్ 24, 2024న దేశవ్యాప్తంగా 179 నగరాలలో 389 సెంటర్స్‌లో నిర్వహించారు. మొత్తం 3.29 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, ఈ సారి రికార్డు స్థాయిలో 2.93 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాసారు. ఈ 'క్యాట్' అనేది ఇండియాలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అత్యంత ప్రతిష్టాత్మక 21 ఐ.ఐ.ఎం. (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ కాలేజీ లలో (ఐ.ఐ.ఎం - అహ్మదాబాద్, బెంగళూరు, కలకత్తా మొదలైనవి), ఐ.ఐ.టి లలో మరియు టాప్ బిజినెస్ స్కూల్స్‌లో ఎం.బి.ఏ చేయటానికి అర్హత పరీక్ష. ఈ కాలేజీలలో చదివిన వారికీ కోటి రూపాయల వార్షిక వేతనాలు లభించే అవకాశం కూడా ఉంటుంది.

జాతీయ రహదారి పై హైమాక్స్ విద్యుత్ దీపాలు ఏర్పాటు



విశాలాంధ్ర-పుత్తూరు: వడమాల పేట మండలం ప్రాంతంలో తిరుపతి -చెన్నై జాతీయ రహదారి పాదిరేడు వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతు న్నవి. ఈ ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. రాత్రివేళల్లో రోడ్డు దాటడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లైట్స్ ఏర్పాటు చేయాలని పాదిరేడు పరిసర గ్రామ ప్రజలు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ దృష్టికి తెచ్చారు. హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమా దాలు నివారించాలని ఎమ్మెల్యే ఎన్ హెచ్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎన్ హెచ్ సిబ్బంది లైట్స్ ఏర్పాటు చేయగా అందుకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్‌ను వడమాల పేట విద్యుత్ డిపార్ట్మెంట్ వారు సమకూర్చారు. ఎమ్మెల్యే స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తంచేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర -ఓజిలి: రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అత్తివరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లు కురుమూర్తి తెలియజేశారు. శుక్రవారం ఆయన అత్తివరం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు ఏర్పాటుపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గురుమూర్తి తెలియజేశారు. భూ సమస్యలు పరిష్కారంతోపాటు ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అత్తివరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు పలు సమస్యలు పరిష్కారం కోసం టిడిపి సీనియర్ నాయకులు కుందాం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కనుమూరు గోపాల్‌రెడ్డితో కలిసి గతంలోనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. సర్పంచ్ రమణయ్య అధ్యక్షతన, తాహసిల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీఆర్వో కస్తూరయ్య, అనిల్ రెడ్డి, టిడిపి నాయకులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ప్రారంభం కానున్న నిర్మాణ పనులు

టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి మార్కింగ్

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులకు గ్రహణం వీడింది.ఎట్టకేలకు సంబంధిత గుత్తేదారుడు నిర్మాణ పనులను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం టీటీడీ కళ్యాణమండపం నిర్మాణానికి గుర్తించిన వారపు సంత స్థలంలో కాంట్రాక్టర్ సిబ్బంది మార్కింగ్ చేస్తున్నారు.టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెవెన్యూ,తెలుగుగంగ అధికారులు ఏడాది క్రితమే కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కళ్యాణ మండపం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం రెండు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో 2024 ఆగస్టులో టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదిమూలం మరోసారి భూమి పూజ చేయడం జరిగింది. దీంతోపాటు నిర్మాణ పనులను కాంట్రాక్టర్కు అప్పగించారు.అయినా కూడా పనులను ప్రారంభించడంలో జాప్యం చోటుచేసుకుంది .దీనిపై పత్రికల్లో ప్రత్యేక వార్తా కథనాలు కూడా ప్రచురితమయ్యాయి.దీనిపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేక చొరవ చూపడంతో ఎట్టకేలకు టిటిడి నిర్మాణ పనులు సంబంధించి మార్కింగ్ పనులు మొదలయ్యాయి. త్వరలోనే నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. కళ్యాణ మండప నిర్మాణ పనులు పూర్తయితే ఈ ప్రాంతంలో నిరుపేద వర్గాలు వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి అతి తక్కువ అద్దెతో టిటిడి కళ్యాణమండపం అందుబాటులోకి రానుంది.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ

చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పి.రాజారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పి .రాజారెడ్డి తెలిపారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి జడ్పీ హైస్కూల్ నందు వినియోగదారుల హక్కుల పై అవగాహన సదస్సు ప్రధానోపాధ్యాయురాలు కే.రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పి.రాజారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వస్తు నాణ్యత ప్రమాణాలలో గాని, సేవా సంస్థల సేవా లోపాల వల్ల గాని, నష్టం జరిగినప్పుడు 5 లక్షల రూపాయల వరకు ఎలాంటి ఫీజు లేకుండా నేరుగా వినియోగదారుడే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చని, జిల్లా కమిషన్ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు బజార్లో విక్రయించే ఆహార పదార్థాలు జంక్ ఫుడ్స్ అయినా పానీ పూరి, పిజ్జా బర్గర్, మసాలాతో తయారు చేసిన బిర్యాని, లాంటి జంక్ ఫుడ్స్ తినడం వల్ల అనారోగ్యానికి గురవుతారు. వీటిలో వాడే ఆకర్షణీయమైన రంగులు, రుచులకు టేస్టీ సాల్టు, నిల్వ ఉండటానికి రసాయనాలు వాడటం వల్ల, ప్రమాదకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తాయని ఇటువంటి వాడకాన్ని తగ్గించి ఇంటి వంటకాలు తినాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా చైతన్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వినియోగదారుల క్లబ్ టీచర్ గైడ్ ఈ.జయ కుమార్, చెంచు నారాయణరెడ్డి, దేవేంద్ర, పి.చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుందర నగరంగా శ్రీకాళహస్తి

ఏడాదిలోగా రూపురేఖలు మారుస్తాం

పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాబోయే ఏడాదిలో రూపురేఖలు మారుస్తా. శ్రీకాళహస్తిని సుందరంగా తీర్చిదిద్దుతా. స్వర్ణముఖి నదీ తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతాం. ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధిలో ముందుకెళుతున్నామని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం వెలంపాళెం వీధిలో శుక్రవారం టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. శ్రీకాళహస్తి ప్రవేశ ద్వారం నుంచి ఆలయ పరిసరాలు, స్వర్ణముఖి నదీ తీరం వరకు సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకొస్తామని తెలిపారు. ఏడాదిలోపు ఈ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తొలి విడత పనులు మహాశివరాత్రి లోపు పూర్తిచేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆ మేరకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. గడిచిన ఆరు నెలల కాలంలో గత పరిస్థితులన్నీ సమీక్షించి నివేదిక రూపొందించినట్లు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని చెప్పారు. ఇటీవల ఆ చర్యలు కూడా స్వర్ణముఖి నది ఒడ్డున ప్రారంభమైనట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి నిర్మించిన కట్టడాలను తొలగించడానికి వచ్చిన అధికారులపై మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బూతు పురాణంతో చిందులేయడం సబబు కాదన్నారు. చట్టం ముందు అందరూ సమానమనే విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. మధుసూదనుడి అన్ని అక్రమాలను బహిర్గతం చేసి ప్రజల ముందుంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వైసీపీ నాయకులు వివిధ రూపాల్లో చేసిన అవినీతి, అక్రమాలు, భూకబ్జాలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గుడి నుంచి బడి దాక దోచిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇక శ్రీకాళహస్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, పీఆర్.ఇందిరాపవర్, మాజీ కౌన్సిలర్లు రవీంద్రబాబు మహబూబ్ బాషా, టీడీపీ నాయకులు నెమళ్లూరు బుజ్జి, సాలపాక్షి నవీన్, సోము, పవన్, దశరథ, గిరినాయుడు, 21 వ వార్డు టిడిపి నాయకులు చరణ్, ప్రమోద్ ,సుధాకర్, 22వ వార్డు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీఆర్.మోహన్ సేవలు ఆదర్శనీయం

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శాప్ మాజీ చైర్మన్ స్వర్గీయ పీఆర్.మోహన్ సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కొనియాడారు. తన తండ్రి మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి ఆయన అత్యంత సన్నిహితులని పేర్కొన్నారు. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడే అలవాటు పీఆర్. మోహన్‌కు ఉండన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితులుగా మెలిగే ప్రధానమైన వ్యక్తిగా గుర్తింపు పొంది అందరి మన్ననలు పొందారని చెప్పారు. అటువంటి వ్యక్తి ఈ రోజు మనముందు లేకపోవడం బాధాకరమన్నారు. పార్టీకి చేసిన సేవలను నేటి తరం స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాలాంధ్ర - గూడూరు : గవర్నమెంట్ హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందజేయాలని టాస్క్‌ఫోర్స్ జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చెన్నూరు ,నెర్నూర్‌లోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భవతులకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. చిన్నారులకు ఆరోగ్యంపై సూచనలు సలహాలు ఇచ్చారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సచివాలయం వారిగా వైద్య సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.వో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ లీలాకృష్ణ, ఎస్.వో నాగేంద్ర కుమార్, సూపర్ వైజర్ నరేష్ బాబు, డి.పి.వో ప్రకాష్ , ఎన్ అరుణ, జి .నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా మహిళా సమాఖ్య నూ తన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం చిత్తూరు డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్తూరులోని డిఆర్డిఏ సమావేశ మందిరములో డి ఆర్‌డిఏ జిల్లా సమాఖ్య 21వ వార్షిక మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా ప్రమీల (వెదురుకుప్పం), కార్యదర్శిగా కార్తీ (గుడిపాల),కోశాధికారిగా ప్రసన్న (పూతలపట్టు), ఉప కార్య దర్శిగా గౌతమి(కుప్పం), ఉపాధ్యక్షురాలుగా చిన్నరెడ్డమ్మ (పెద్ద పంజాణి), వ్యవస్థాపక సభ్యులుగాసుమలత(పలమనేరు), సరసమ్మ, (గంగవరం), ప్రభావని (చౌడేపల్లి), ప్రభావతి (నగిరి), మహేశ్వరి (వీకోట), రజియా (యాదమరి), శిరీష (రామకుప్పం) లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా సమాఖ్య ప్రతినిధులను డి ఆర్‌డిఏ పిడి, ఇతర అధికారులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

దళిత సంఘాలు

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణ పరిధిలోని దళిత సంఘాల నాయకులు ఎన్నార్ అశోక్ శ్రీనివాసులు రెడ్డప్ప అంజప్ప ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై దేశ హోం మినిస్టర్ అమిత్ షా. చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి అమిత్ షా ఉన్న కరపత్రాలను తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో దేశ హోమ్ మినిస్టర్ అమిత్ షా భారత రాజ్యాంగం ఏర్పాటు చేసిన మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి వ్యక్తి హోమ్ మినిస్టర్ గా ఉండే అర్హత కోల్పోయారన్నారు .ఆయనను వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనుక తీసుకుని భారత ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతున్నా మన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని కత్తెర పల్లె గ్రామం నందు వెలసి ఉన్న యాదవ కుల మాతృదేవత మేదాలమ్మ తల్లి ఆలయానికి ప్రభుత్వం నుండి అందుతున్న ధూప దీప లైవ్ అయితే కార్యక్రమాలకు ప్రభుత్వం నుండి అందుతున్న అందడం లేదని అక్కడ భక్తులు పేర్కొన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అక్కడ వాసులు కోరుతున్నారు ఈ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి అంతాల్సిన ఆర్థిక సహాయం అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కత్తెర పల్లె వాసులు కోరుతున్నారు.

లక్ష రూపాయలు చెల్లించి టీడీపీ

శాశ్వత సభ్యత్వం తీసుకున్న లక్కమనేని మధుబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు లక్ష రూపాయలు చెల్లించి టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. శ్రీకాళహస్తి పట్టణం లోని 22 వార్డు పరిధిలో లక్కమనేని మధుబాబు ఆధ్వర్యంలో వెలంపాళెం వద్ద పండుగ వాతావరణంలో శుక్రవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్కమనేని మధు రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా సభ్యత్వ రశీదును అందుకున్నారు. అనంతరం మధుబాబు పనితీరు, సేవాభావాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ముక్కుసూటిగా తన అభిప్రాయాలను వ్యక్తపరచడం మధుకు అలవాటని చెప్పారు. వైసీపీలో ఉంటూ ఆ పార్టీ అరాచకాలు జీర్ణించుకోలేక టిడిపిలో చేరారని తెలిపారు. ఆదర్శ భావాలతో నిండిన తెలుగుదేశం పార్టీలో ఈరోజు శాశ్వత సభ్యత్వం తీసుకుని ఆదర్శంగా నిలిచారని చెప్పారు. మధుబాబు చేస్తున్న సేవలకు గుర్తింపుగా సముచితస్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇతర పార్టీల నుంచి పలువురు పెద్ద ఎత్తున మధుబాబు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. వారందరినీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేని పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, మాజీ కౌన్సిలర్లు , రవీంద్రబాబు, ఇందిరా పవర్, మహబూబ్ బాషా, టిడిపి సాంస్కృతిక రాష్ట్ర కార్యనిర్వాహకులు నెమలూరు బుజ్జి, వజ్రం కిషోర్, జనసేన యువ నాయకులు మాధవ మహేష్ ,టిడిపి యువ నాయకులు సాలపాక్కి నవీన్, సోము, పవన్, గిరి, దశరథ, మదన్ నాయుడు, ఐటిడిపి నియోజకవర్గ బాధ్యులు ఖాదర్, బాలాజీ రెడ్డి, ప్రవీణ్,22వ వార్డు ప్రజలు, యల్లంపాలెం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గణితంలో ప్రావీణ్యం చాలా అవసరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గణితంలో ప్రావీణ్యం చాలా అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ విద్యా ప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నరసింహవర్మ అధ్యక్షత వహించారు. ఈయన గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో గణిత శాస్త్రంలో ప్రావీణ్యం పొందితేనే విద్యార్థులు రాగించగలరన్నారు. ఇక కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గంగారాం మాట్లాడుతూ... రామనుజన్ చిన్న వయస్సులో మరణించినప్పటికి గణిత శాస్త్రానికి సంబంధించి ఎంతో సేవ చేశారన్నారు. కళాశాల ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.బాపనయ్య గణిత శాస్త్రంలోని వివిధ సిద్ధాంతాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ టి.సునీత, ఆర్.వెంకటేశ్వర్లు, జేకేసీ ఎఫ్పీఎం గిరిజ, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల విరాళం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: వరదయ్య పాలెం మండలం సంత వేలూరు లోని ప్రసిద్ధ గ్రామదేవత పుట్టాలమ్మను అమెరికా లోని టెక్సాస్ కు చెందిన ప్రముఖ రోబోటిక్ హార్ట్ సర్జన్ డాక్టర్ అమిత్ కిషోర్, ఆయన బృందం నేడు దర్శించుకున్నారు. పుట్టాలమ్మ ఆలయ నిర్మాణ సందర్భంలో డాక్టర్ అమిత్ కిషోర్ లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. పుట్టాలమ్మ అంటే తనకెంతో భక్తి అని భారత సందర్శన సమయంలో ఆమెను దర్శించుకోవడం తనకు ఆనందంగా ఉందని అన్నారు. అమిత్ కిషోర్ తో పాటు సంతవేలూరు ఆలయ వ్యవస్థాపకుడు, అమెరికా పౌరుడు డాక్టర్ మాయాని చెంచు మునస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-గూడూరు : భూ సమస్యల కోసమే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.. శుక్రవారం గూడూరు పట్టణంలోని గాంధీ నగర్ లో జరిగిన రెవిన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా గూడూరు ఎంఎల్ఏ సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం సిఎం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సమస్యను అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు తహసీల్దార్ చంద్ర శేఖర్, పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, రెండో పట్టణ ఎస్. ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి :ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర -పిచ్చాటూరు : రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. శుక్రవారం రామగిరి సచివాలయంలో రెవెన్యూ సదస్సును పిచ్చాటూరు మండల తహసీల్దారు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా క్లస్టర్ ఇంచార్జి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఇళంగోవన్ రెడ్డి, పద్దు రాజు, ఎస్సై వెంకటేశ్వర్లు, టిడిపి నాయకురాలు సుమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వినతులు ఇచ్చిన 30 రోజుల లోపుల సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంటున్నారు. రెవిన్యూ సదస్సులో ప్రజలు ఇస్తున్న ప్రతి వినతికి ఆన్లైన్ రసీదు ఇవ్వాలన్నారు. రెవెన్యూ సంస్థలకు సంబంధించి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగకుండా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూచించారు. వ్యాపార మోసాలు, కాలం చెల్లిన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసే ముందు నాణ్యత, మ్యానుఫ్యాక్చరింగ్ తేదీ చూడాలన్నారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునితిరుమలయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి. చెంచయ్య, ఉపాధ్యాయులు మస్తాన్ రావు, భాస్కరయ్య, మునీశ్వర్ రెడ్డి, శ్రీకర్, జయసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సెలవుపై విద్యుత్ శాఖ ఏఈ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల విద్యుత్ శాఖ అసిస్టెంటు ఇంజనీరు బాలాజీ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. విధి నిర్వహణలో ఏఈ బాలాజీ చాలా నిర్లక్ష్యం వహిస్తుంటాడని విమర్శలు ఉన్నాయి. అంతేగాకుండా బాలాజీపై ప్రజల నుంచి ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు వెళ్లాయి. ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారులు విచారణ జరిపారు. విచారణలో వాస్తవమని తేలడంతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లాలని ఏఈ బాలాజీని ఆ శాఖ ఎస్ఈ సురేంద్రనాయుడు ఆదేశించారు. అంతేగాకుండా బాలాజీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కూడా ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బాలాజీ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై బాలాజీని వివరణ కోరగా... తనను దీర్ఘ కాలిక సెలవుపై వెళ్లాలని ఉన్నతాధికారులు ఆదేశించారని... అయితే శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటానని ఆయన చెప్పారు.

అమిత్ షాను కేబినెట్ నుండి బహిష్కరించాలి

విశాలాంధ్ర- గూడూరు : భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ, డీహెచ్పీఎస్, ఇన్సాఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు కటకరాజా వీధిలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, డీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబేటి చంద్రయ్య మాట్లాడారు. 140 కోట్ల దేశ ప్రజలు ఆరాధించే ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాతను పార్లమెంటు సాక్షిగా అమిత్ షా అవమానించడం దారుణమన్నారు. దీనిని ప్రధాని మోదీ సమర్థించడం ప్రజలు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీలపై బీజేపీ ఎంపీలు దాడికి దిగి దౌర్జన్యానికి పాల్పడడం పాలకపక్ష నేతల దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి యశ్వంత్, సన్నీ, దీపు తదితరులు పాల్గొన్నారు.

శభాష్ ఏఎన్ఎం జ్యోతిరాణి

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట మండలం గురువరాజు పల్లి గ్రామం నందు శుక్రవారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా సమీప ప్రాంతంలో వైద్య ఆరోగ్య శాఖ ఏ.ఎన్.ఎం. డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతున్నది. సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల్లో సుధీర్ రెడ్డి తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏమ్మా బాగున్నావా. అంటూ ఏ.ఎన్.ఎం .ను చిరునవ్వుతో పలకరిస్తూ ఫీవర్ సర్వేను ఎలా నిర్వహిస్తారని అడగడం జరిగింది. ఫీవర్ సర్వే ఆ యొక్క కుటుంబ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నారు. వాతావరణంలో మార్పు వచ్చిందని వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని ఎమ్మెల్యేకి ఏఎన్ఎం జ్యోతి రాణి వివరించారు. ఈ కార్యక్రమంలో గురవరాజు పల్లి సచివాలయం సెక్రటరీ, సుబ్బారెడ్డి, వీ.ఆర్వో, శంకరయ్య, మహిళా పోలీస్ గీత, ఆశా కార్యకర్తలు దేవి, చాముండేశ్వరి,పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం

- జీఓ మంజూరు అభినందనీయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రంలోని 5 వేల ఆదాయంలేని మసీదుల ఇమామ్ లు, మౌజన్లకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పిందని, మస్జిద్ ఇమామ్, "మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు చేస్తూ జీఓ విడుదల చేయటం పట్ల రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ అలీ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం సారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్,, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆదాయం లేని చిన్న,చిన్న మస్జీద్" ఇమామ్, మౌజన్ల" ఆర్థిక శైలి దీనంగా ఉందని, వారికీ గౌరవ వేతనం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ద్వారా నివేదన రాగ దానిని సహృదయంతో అర్థం చేసుకొని మస్జీద్ ఇమామ్, మౌజన్లకు రూ.10,000, ఇమామ్ రూ.5000 గౌరవ వేతనం ఇవ్వడానికి సంసిద్ధం తెలియచేస్తూ జీఓ.131.విడుదల చేసిన ఉమ్మడి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. గౌరవ వేతనాన్ని రూ.10 వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల చొప్పున కొనసాగిస్తూ గురువారం ఈ మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఈ గౌరవ వేతనం వర్తిస్తుందని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.90 కోట్లు వెచ్చిస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అడుగడుగునా విఘాతం కల్పించి, గాలికి వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోం దని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.

పిఆర్ వన్ యాప్ ద్వారా

గ్రామ పంచాయతీల విధుల పర్యవేక్షణ: కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: గ్రామ పంచాయతీల పై శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎంపిడీవో లు, ఈవో పిఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీల బలోపేతంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వున్న గ్రామ పంచాయతీలు అభివృద్ధి పతంలో ముందుకు సాగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారని అందులో భాగంగా జిల్లాలో గ్రామ పంచాయతీలలో నిరుపయోగంగా వున్న (ఎస్డబ్ల్యుపిసి) సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను డిసెంబర్ 31 లోగా ఉపయోగంలోకి తీసుకొని రావాలని, తాగునీటి బోర్లను ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని, అలాగే ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకొకసారి శుభ్రపరచాలని తెలిపారు. గ్రామ పంచాయతీలలో చెత్త సేకరణను పిఆర్ వన్ యాప్ ద్వారానే ప్రతిరోజు పంచాయతీ సెక్రటరీ నమోదు చేయాలని, ప్రతి గురువారం వర్మి, కంపోస్ట్, నిల్వ ఉన్న ఇతర చెత్తను అమ్మి వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అకౌంట్లో జమ చేయాలని తెలిపారు. అలాగే రాబోవు కాలంలో పంచాయతీ ఇతర ఆర్థిక పరమైన వ్యవహారాలను స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆలా చేస్తే కఠిన చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. అందుబాటులో వున్న ఇసుకను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సరఫరా చేయాలని సూచించారు. మండలాధికారులు, ఈవోఆర్డీలు తప్పనిసరిగా ప్రతివారం కొన్ని ఎస్సీడబ్ల్యూ పిసిలను సందర్శించి గ్రామ ప్రజలు ఎటువంటి వ్యాధులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పిఆర్ వన్ యాప్ ద్వారానే గ్రామ పంచాయితీల విధుల పర్య వేక్షణ సులభతం చేయు ఉద్దేశంతో ఈ యాప్ ని తీసుకొచ్చినట్లుగా జిల్లా కలెక్టర్ తెలిపారు. సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకులకు చోటు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, డిఆర్డి ఏపిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యు ఎస్ఎస్, డిఎల్పిఓలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలకు దిక్సూచి

సిఐఐ ఏపీ చైర్మన్ డా. వి.మురళీ కృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కాన్ క్లేవ్ లో దార్శనిక నాయకులు, ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొని సుస్థిర వృద్ధికి ఉన్న అవకాశాలను అన్వేషించారు. హోటల్ తాజ్ తిరుపతిలో ప్రారంభ సెషన్లో సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ఆవిష్కరణలకు దిక్సూచిగా నిలిచిందని అభివృద్ధిని ప్రోత్సహించే దానికి అపారమైన ప్రతిభ మరియు వనరులను ఉపయోగించు కుంటుంది. అందరం కలిసి మరింత సమ్మిళిత, సృజనాత్మక, సుసంపన్న భవిష్యత్తుకు బాటలు వేద్దాం అన్నారు. ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో విద్యావేత్తల కీలక పాత్ర అని చెప్పారు. "విజ్ఞాన ఆధారిత సహకారాలను సృష్టించడంలో ఉన్నత విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం సాయంతో స్టార్టప్ బిజినెస్ ను అభివృద్ధి కోసం ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. బలమైన ఎకోసిస్టమ్స్, స్టార్టప్ లకు తిరుపతిలో ఉన్న ప్రయోజనాలను ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అందుబాటులో ఉన్న అనేక పథకాలను పరిశ్రమలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సీఐఐ తిరుపతి జోన్ చైర్మన్ పుష్పిత్ గార్గ్ మాట్లాడుతూ ఆర్థిక వృద్ధి, సాంకేతిక పురోగతిని నడిపించే జంట ఇంజిన్లు ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూర్షిప్ అని పేర్కొన్నారు. సహకారాన్ని స్వీకరించడం, సృజనాత్మకత సంస్కృతిని పెంపొందించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ కు సమ్మిళిత వృద్ధి మరియు స్థితిస్థాపకతను ప్రోత్సహించే సుస్థిర భవిష్యత్తును మనం నిర్మించవచ్చు అన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేస్తూ తిరుపతి, ఆంధ్రప్రదేశ్ లలో ఉన్న అవకాశాలను సీఐఐ ఆంధ్రప్రదేశ్ మాజీ చైర్మన్ విజయ్ నాయుడు గల్లా వివరించారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధికి కేంద్రంగా మారడానికి తిరుపతికి అపారమైన సామర్థ్యం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రత్యేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా, ఇతరులు అనుకరించగలిగే సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి నమూనాను రూపొందించగలమని అన్నారు. జీడీపీలో 7.5 శాతం ఐటీ రంగం నుంచే వస్తోంది. 2004లో వృద్ధి 1.6 బిలియన్లు, దేశీయ మార్కెట్ 4 బిలియన్లు. తిరుపతికి ఉన్న ఉత్తమ అవకాశాల్లో శ్రీసిటీ ఒకటి. ఏపీలో బలమైన ఐటీ పాలసీ, బలమైన ఎలక్ట్రానిక్ పాలసీ ఉంది. టెక్నాలజీ ఇన్నోవేషన్లో గ్లోబల్ లీడ్గా నిలవాలనుకుంటోంది తెలిపారు.

బిఆర్డి స్పెషాలిటీ అస్పత్రిలో

ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం నాలుగు రోజుల పర్యటనలో భాగంగా కుప్పం బి.ఆర్.డి స్పెషాలిటీ అస్పత్రిలో ఎన్.టి.ఆర్ వైద్య సేవలను నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ వైద్య సేవలతో ఎంతో మంది పేద ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందుతు న్నారన్నారు. నేడు కుప్పంలో డా. సురేష్ బాబు వారి బి.ఆర్.డి స్పెషాలిటీ అస్పత్రిలో ఎన్.టి.ఆర్ వైద్య సేవలు ప్రారంభించడం ఎంతో ఆనంద దాయకం. ఈ సదావకాశాన్ని నియోజకవర్గ ప్రజలు విని లని కోరుచున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.డి స్పెషాలిటీ అస్పత్రి అధినేత డా. సురేష్ బాబు, వారి సతీమణి, బి.ఆర్.డి స్పెషాలిటీ అస్పత్రి వైద్యులు సిబ్బంది, తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఏఈవోస్వో సతీష్ కుమార్, సూపరింటెండెంట్ రమేష్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైకుంఠ ఏకాదశి దర్శన, వసతి కోటా విడుదల తేదీలు

మార్చి నెల శ్రీవాణి, ఎస్ఈడీ కోటా విడుదల తేదీలో మార్పు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జనవరి 10 నుండి 19 వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి టికెట్లను డిసెంబరు 23వ తేదీ ఉదయం 11 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు. అలాగే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను డిసెంబరు 24వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మార్చి నెల శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటా విడుదల తేదీలను మార్పు చేయడమైనది. డిసెంబరు 25వ తేదీ ఉదయం 11 గంటలకు మార్చి నెల శ్రీవాణి టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. డిసెంబరు 26వ తేదీ ఉదయం 11 గంటలకు మార్చి నెల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను విడుదల చేయడం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 3 గంటలకు తిరుమలలోని వసతి గదుల కోటాను విడుదల చేస్తారు. ఈ మార్పును గమనించి టీటీడీ వెబ్ సైట్ https://ttdevasthanams.ap.gov.in లో మాత్రమే టికెట్లను బుక్ చేసుకోవాల్సిందిగా భక్తులకు తెలియజేయడమైనది.

ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సౌకర్యాన్ని

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజలకు మరింత చేరువగా కార్గో సేవలను అందించుటకు డోర్ డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రవేశపెట్టిన డోర్ డెలివరీ సౌకర్యానికి సంబంధించిన బ్యానరును, కరపత్రాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎపిఎస్ ఆర్టిసి ప్రజలకు మరింత చేరువగా కార్గో సేవలను అందించుటకు డోర్ డెలివరి సౌకర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తూ తిరుపతి జిల్లాలోని పలు ప్రదేశాల్లో అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. 50 కేజీల బరువు వరకు బుకింగ్ చేసిన "డోర్ డెలివరి" పార్శల్ మరియు కొరియర్లను వినియోగదారుని ఇంటి వద్దకు నేరుగా చేర్చబడుతాయని తెలిపారు. పార్సల్ కౌంటర్ నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఈ "డోర్ డెలివరి" సేవలను అందించబడతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలలో మరియు పట్టణాలలో "డోర్ డెలివరి" సౌకర్యం కల్పించబడినదని, తక్కువ చార్జీలతో సకాలంలో సురక్షితంగా పార్సల్ లను వినియోగదారుల ఇంటి వద్దకు చేర్చబడుతుందని అన్నారు. వినియోగదారులు తమ పార్సల్ బుక్ చేయడానికి క్యాష్ లెస్ డిజిటల్ సేవలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. కస్టమర్లు తాము పార్సల్ బుక్ చేసిన తరువాత పార్సల్ ఎక్కడ ఉందో తెలుసుకొనుటకు ట్రాకింగ్ సిస్టం కూడా ప్రవేశపెట్టబడినదనీ https://logistics. apsrtconline.in వెబ్సైట్ నందు తెలుసుకొవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ కార్గోని ఆదరించవలసినదిగా ఈ సేవలు ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, తిరుపతి, వెంకటగిరి, పుత్తూరు లలో అందుబాటులో ఉన్నవని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ, బస్ స్టేషన్ మేనేజర్ డిఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.